శ్రీ వేంకటేశ్వర వజ్రకవచ స్తోత్రమ్

శ్రీరస్తు - భావార్థముతో. - శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ మార్కండేయ కృత

శ్రీ వేంకటేశ్వర వజ్రకవచ స్తోత్రమ్

- భావార్థముతో. -

(దేవతారాధనకు మనం ఉపయోగించే శ్లోకాలు చాలా మహిమాన్విత మైనవి. అవి మహర్షులు మనకు అందించిన అపురూపమైన సంపద. వాటి అర్థం తెలుసుకుని పఠించగలిగితే అద్భుతమైన ఫలితాలు లభిస్తాయి.)

01. నారాయణం పరబ్రహ్మ సర్వకారణ కారణం।
ప్రపద్యే వేంకటేశాఖ్యాం తదేవ కవచం మమ॥

ఓం! – నారాయణడు, పరబ్రహ్మ, సర్వ కారణభూతుడు అయిన ఓ వేంకటేశ్వర స్వామీ – నీ వజ్రకవచమును పఠించు చున్నాను.

02. సహస్ర శీర్షా పురుషో వేంకటేశ శ్శిరో వతు।
ప్రాణేశః ప్రాణనిలయః ప్రాణం రక్షతు మే హరిః॥

సహస్ర శీర్షములు (తలలు) కలవాడు, పరమాత్మ అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి నా శిరస్సును రక్షించునుగాక!॥

03. ఆకాశరాట్ సుతానాథ ఆత్మానం మే సదావతు।
దేవ దేవోత్తమః పాయా ద్దేహం మే వేంకటేశ్వరః॥

ఆకాశ రాజు కుమార్తె అయిన పద్మావతీ దేవి ఎల్లవేళలా నా ఆత్మను రక్షించును. ఇక నా శరీరమును ఆ శ్రీ వేంకటేశ్వర స్వామియే సదా రక్షించును గాక.

04. సర్వత్ర సర్వకాలేషు మంగాంబాజా నిరీశ్వరః।
పాలయేన్మామకం కర్మ సాఫల్యం నః ప్రయచ్ఛతు॥

శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రియ సతి అయిన అలివేలు మంగాదేవి అంతటా, అన్ని వేళలా నన్ను రక్షించి, నేను చేస్తున్న అన్ని కార్యముల యందు సత్ ఫలములను చేకూర్చును.

05. య ఏతద్వ వజ్రకవచ మభేద్యం వేంకటేశితుః।
సాయం ప్రాతః పఠేన్నిత్యం మృత్యుం తరతి నిర్భయః॥

ఛేదింప సాధ్యము కాని ఈ వజ్ర కవచమును - భక్తితో ఉదయము, సాయంత్రము పఠించినచో మృత్యు భయము తొలగిపోవును.

// ఇతి శ్రీ మార్కండేయ కృత శ్రీ వేంకటేశ్వర వజ్రకవచ స్తోత్రమ్ సంపూర్ణమ్ //

--- II ---

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీ వేంకటేశ్వర కవచ స్తోత్రమ్

01. ఓం శిరం వజ్ర కిరీటం।
02. వదనం శశిమండల ప్రకాశం।
03. ఫాలీ కస్తూరీ శ్రీ గంధ తిలకం।
04. కర్ణం వజ్ర కుండల శోభితం।
05. నాసికా సువాసిక పుష్పదళం।
06. నయనే శశి మండల ప్రకాశం।
07. కంఠే సువర్ణ పుష్ప మాలాలంకృతం।
08. హృదయే శ్రీనివాస మందిరం।
09. కరం కరుణాభవ సాగరం।
10. భుజే శంఖ చక్ర గదాధరం।
11. సువర్ణ యజ్ఞోపవీత భూషణం।
12. సర్వాంగే స్వర్ణ పీతాంబరం ధరం।
13. పాదం పరమా నంద రూపం।
14. సర్వ పాప నివారితం।
15. సర్వం స్వర్ణ మయం।
16. నామితం శ్రీ వేంకటేశం।
17. శ్రీనివాసం తిరుమలేశం।
18. నమామి శ్రీ వేంకటేశం! నమామి శ్రీ వేంకటేశం!!
19. ఓం నమో వేంకటేశాయ! ఓం నమో వేంకటేశాయ!!

ఓం నమో వేంకటేశాయ!!!

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)